**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

**తేది: జనవరి 27, 2016,**
**విజయవాడ.**

ఒక వైపు యూనివర్సిటి కేంద్రాలు అనేక సమస్యల వలయంలో చిక్కుకుని ఉంటే ఆ సమస్యలను పరిష్కరించడానికి పూనుకోకపోగా ఒక పార్టీ నాయకుని జన్మదిన వేడుకలు నిర్వహించడం, వాటిలో వైస్‌ఛాన్సలర్లు, ఉన్నతాధికారులు పాల్గొనడం పట్ల సిపిఐ(యం) తీవ్ర అభ్యంతరం తెలియ జేస్తున్నది.

విద్యా సముపార్జనా కేంద్రాలుగా ఉండాల్సిన చోట్ల ఇటువంటి చర్యలు చేపట్టడం విశ్వవిద్యాలయ స్థాయిని దిగజార్చేందుకు మాత్రమే తోడ్పడుతాయి. విద్యారంగంలో అదికూడా యూనివర్సిటి కేంద్రాల్లో ఇలాంటి స్వామిభక్తిని అనుమతిస్తే మొత్తం విద్యా వ్యవస్థే ధ్వంసం అయిపోయే ప్రమాదం ఉంది.

ఇటువంటి చర్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోవడంతో వారి ప్రోత్సాహంతోనే ఇవి జరుగుతున్నట్లుగా భావించవలసి వస్తుంది.

మేధావులు, ఉన్నతాధికారులు ఇటువంటి చర్యలకు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
కార్యదర్శి